# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

గురువారం | 7 | మార్చి | 2024 పేజీలు: 10


## ఓటు హక్కు విలువ తెలుసుకోండి

స్వీప్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్

2






# అంతర్ రాష్ట్ర డీజిల్ దొంగల అరెస్ట్

**నిలిపి ఉన్న వాహనాల నుండి డీజిల్ దొంగిలిస్తున్న ముఠా**

**నిందితుల వద్ద ఆరు లక్షల నగదు,4కార్లు,700 లీటర్ల డీజిల్ స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

మిర్యాలగూడ, మార్చి 06, ( ప్రజా జ్యోతి ): ఈజీగా డబ్బులు సంపాదించే లక్ష్యంతో వారు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా గాఅవతారం ఎత్తారు... అలసి సొలసి కాస్త కునుకు తీసేందుకు హైవేలపై నిలిపి ఉంచిన వాహనాలను టార్గెట్ గా ఎంచుకున్నారు. డ్రైవర్ క్లీనర్ అలా నిద్రలోకి జారుకోగానే...దర్జాగా తమ కారును ఆ వాహనం పక్కనే నిలిపి.... చాకచక్యంగాడీజిల్ ట్యాంక్ నుండి పైపు ద్వారా ఆయిల్ కొల్లగొట్టి... అక్కడి నుంచి ఉడాయించి..... అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. గత కొంతకాలంగా ఏదేచ్ఛగా సాగుతున్న ఈ దోపిడీకి నల్లగొండ జిల్లా పోలీసులు చెక్ పెట్టారు. అంతరాష్ట్ర దొంగలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలను బుధవారం జిల్లా ఎస్పీ చందనా దీప్తి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా బొల్లేపల్లి మండలం సీతారాంపురం తండా కు చెందిన బాణావత్ బాలబద్ధు నాయక్, బాణావత్ గోవింద నాయక్, మేరాజూత్ శ్రీను నాయక్, మూడవత్ వెంకటేశ్వర్లు, మేరాజూత్ బాబ్రీ నాయక్

..మిగతా 2లో

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించిన బుడిగె పెంటయ్య



రాజపేట మార్చి 6 (ప్రజాజ్యోతి) : వచ్చేసారి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కనుందని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మొదటిసారిగా రాజపేటకు విచ్చేసి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడిన అనంతరం పలువురు మంత్రికి శాలువా పూలమాలతో సత్కరించిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు సన్మానం వద్దని ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్న బీర్ల ఐలయ్య వచ్చేసారి మంత్రి కానున్నాడనికోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. దీంతో అక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు చప్పట్లు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిల్వర్ బాలరాజు గౌడ్, నమిల కేదారి, రాజపేట అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, చంద్రారెడ్డి, గౌరభక్కులు, నాగిర్తి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేలా రైతు వేదికల మార్పు

**శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

2





2

## ధరణి సమస్యలను పరిష్కరించడంపై పర్యవేక్షణ

సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు




# ఓటు హక్కు విలువ తెలుసుకోండి

**స్వీప్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 06(ప్రజాజ్యోతి):ఓటును సరిగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజా స్వామ్యం బలపడుతుందని జిల్లా స్వీప్ నోడల్ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్ అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణం లో స్పందన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల క్యాంపస్ అంబాసిడర్లు ఏర్పాటుచేసిన సమావేశము,ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలో ప్రతి విద్యార్థి విద్యార్థిని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే తమ తోటి వారిని తమ పొరుగు వారిని ప్రతి ఒక్కరిని ఓటు వేసేలా ప్రోత్సహించాలని అన్నారు.ఓటు మన జన్మ హక్కు ఎవరి ప్రలోభాలకి ఎవరి బెదిరింపులకి లొంగవద్దని తమకు నచ్చినటువంటి వ్యక్తికి ఓటు వేయటం ద్వారా ఒక మంచి నాయకుడు అధికారంలోకి వస్తాడని తద్వారా అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఓటు హక్కును వినియోగించుకోవడంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులని చైతన్యవంతం చేయాలని భావి భారత ప్రజాస్వామ్య విజయవంతంలో తమ పాత్రను పోషించాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి జనార్ధన్ మాట్లాడుతూ పిల్లల భాగస్వామ్యం వల్ల ఆ సమాజం చైతన్యవంతం అవుతుందని సమాజ మార్పు కి విద్యార్థులే మూలాధారమని కాబట్టి తప్పనిసరిగా ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించే నాయకున్ని ఎన్నుకోవడానికి కృషి చేయాలని కోరారు.రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ పబ్బతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు హక్కు వయసు ఉన్న ప్రతి ఒక్కరు తమ పేరు నమోదు చేసుకోవాలని దానికి అవసరమైనటువంటి ఫారం నెంబర్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అలాగే ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.క్యాంపస్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న కాలేజీ విద్యార్థులు వివిధ రకాలైనటువంటి కార్యక్రమాల ద్వారా ఓటర్లలో చైతన్యవంతం తీసుకురావాలని ఎక్కువమంది ఓటర్లు ఓటింగ్లో పాల్గొనేలా అర్థవంతమైన నీతివంతమైన ఎటువంటి ప్రలోభాలకు గురి చేయని వాతావరణం కోసం కృషి చేయాలని కోరారు.సి విజిల్ యాప్ ఉపయోగించుకొని ఎక్కడైనా ఏదైనా అవినీతి కార్యక్రమం జరుగుతూ ఉంటే వెంటనే ఆ యాప్ లో నమోదు చేయడం ద్వారా జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుపోవచ్చని ఇది 50 నిమిషాలలో సమస్యని పరిష్కరించడానికి వీలవుతుందని అవగాహన కలగజేశారు.నూకల ప్రతాపరెడ్డి సెక్టోరల్ అధికారి మాట్లాడుతూ పట్టణాల్లో ఓటింగ్ పర్సంటేజ్ తక్కువగా ఉంటుందని దీన్ని పెంచాల్సిన అవసరం ఉందని దీనికోసం విద్యార్థులు కృషియాల్సి ఉందని తెలిపారు.ఆ తర్వాత జరిగినటువంటి ర్యాలీలో దాదాపు 500 మంది దాకా పాల్గొనడం జరిగింది స్పందన కాలేజీకి చెందిన విద్యార్థులు ర్యాలీలో పాల్గొని ఓటు హక్కు పై అవగాహన కల్పించడం కోసం లాకారుల ద్వారా బ్యానర్ల ద్వారా పట్టణంలోని మహాత్మా గాంధీ రోడ్డులో బస్టాండ్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ తీశారు దీనిలో ఓటు అవగాహనపై నినాదాలు చేశారు విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రతి ఒక్కరూ వారి కృషిని వారు చేస్తున్న అవగాహన కార్యక్రమాలను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పందన కాలేజీకి చెందిన వేణు క్యాంపస్ అంబాసిడర్లు అయిన ఉదయ్ కుమార్ దోహాన్ ఇంకా కాలేజీ లెక్చరర్లు పాల్గొని విజయవంతం చేశారు.సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (ఎస్ వి ఈ ఈ పి) ప్రోగ్రామ్ కింద ఎలక్టోరల్ రోల్లో పేరు నమోదుకు సంబంధించిన విధానానికి సంబంధించి ఓటర్లకు అవగాహన కల్పించడానికి చర్యలు చేపట్టబడతాయి.

# అంతర్ రాష్ట్ర డీజిల్ దొంగల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ లోని నల్లగొండ జిల్లా నేరేడుగొమ్మ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వద్యా రాజు నాయక్ లు ముఠాగా ఏర్పడి మూడు ఇన్నోవా కార్లు, ఒక జైలో కారు వినియోగిస్తూ కొన్ని నెలలుగా సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని హైవేలపై రాత్రి వేళల్లో నిలిపి ఉంచిన వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఆయా వాహనాల డీజిల్ ట్యాంక్ మూతలు పగలగొట్టి లేదా చాకచక్యంగా స్క్రూలు తొలగించి, పైపు ద్వారా తమ కార్లలో సిద్ధంగా ఉంచుకున్న క్యాన్లలో నింపుకొని, ఆంధ్ర తెలంగాణలోని ఇతర ప్రాంతాల వారికి తక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ తంతు గత కొన్ని నెలలుగా ఏదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వీటిపై రెండు జిల్లాలలో అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వారి ఆగడాలకు కళ్లెం వేసేందుకు ఎస్పీ చందనా దీప్తి సిబ్బందికి గట్టి ఆదేశాలు ఇచ్చి నిఘా ఉంచడం తో, బుధవారం తెల్లవారుజామున మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వాడపల్లి సరిహద్దు



చెక్ పోస్ట్ వద్ద ఎస్సై ఇరుగు రవికుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా సదరు నిందితులు కార్లలో డీజిల్ కేన్లతో పట్టుబడ్డారు. డీజిల్ సరఫరా పై ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో స్టేషన్ కు తీసుకువెళ్లి తమదైన రీతిలో విచారించడంతో అంతర్రాష్ట్ర డీజిల్ దొంగలు తామేనంటూ ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 6లక్షల నగదు, నాలుగు కార్లు,700 లీటర్ల డీజిల్ స్వాధీనం చేసుకొన్నారు. పరారీలో మరో నిందితుడు:- ఈ కేసులో మరో నిందితుడు దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన టాకు నాయక్ లియాస్ ఠాకూర్ నాయక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు కొట్టేసిన డీజిల్ ను కొండ్రపోలు గ్రామంలో షాపు నిర్వహిస్తున్న టాకు నాయక్ తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ ఉండేవాడని,గత కొన్ని నెలలుగా దాదాపు 1500 లీటర్లు డీజిల్ కొనుగోలు చేశారని, దానిని ఎక్కువ రేటుకు ఇతరులకు అమ్ముతూ టాకు నాయక్ దొంగల ముఠా తో చేతులు కలిపాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులిచ్చిన సమాచారంతో అతని షాప్ పై దాడి చేసి 700 లీటర్ల డీజిల్ స్వాధీనపరచుకున్నట్లు, నిందితుడు పోలీసులను చూసి పరారైనట్లు తెలిపారు.ఈ కేసును చాకచక్యంగా చేదించిన మిర్యాలగూడ డి.ఎస్.పి కే. రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ కె. వీరబాబు, వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణుకుమార్ లను ఎస్పీ అభినందించారు. జిల్లాలో అక్రమాలను ఉక్కు పాదంతో అణచివేస్తామని ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎస్పీ చందనా దీప్తి పేర్కొన్నారు.

# ధరణి సమస్యలను పరిష్కరించడంపై పర్యవేక్షణ

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

పెన్ పహాడ్ మండలం మార్చి 6(ప్రజా జ్యోతి): బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎస్ వెంకట్రావు అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో ధరణి సమస్యలు పరిష్కరించడంపై అధికారులతో పర్యవేక్షించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ వలన టెక్నాలజీ ట్రాన్స్ఫర్మేషన్ రైతులకు అందించే విధంగా ఉపయోగపడుతుంది. మార్కెటింగ్ ఎలా చేయాలి అనగా పండుతున్న పంట ఎక్కడికి తీసుకెళ్లాలి ఎక్కడ అమ్మాలి... ఎంత అమ్మాలి అనే విషయాలు రైతులకు తెలుస్తాయి. సాంకేతికత ఆధునికత మేలవించిన వ్యవసాయం ఎక్కువ లాభాలు అందిస్తుంది అని అన్నారు. ధరణి సమస్యలపై మాట్లాడుతూ ధరణిలో అనేక మాడ్యూల్స్ కలెక్టర్ల వద్ద



ఉండటం వల్ల పని ఒత్తిడి వల్ల కాస్త ఇబ్బందులు కలిగినవి. ఇప్పుడు ఆర్డీవో, తహసీల్దార్లకు కొన్ని మాడ్యూల్స్ ఇవ్వడం వలన చాలా వెసులుబాటు అయింది. ఇప్పుడు డిలీట్ ఆప్షన్ కూడా అందుబాటులోకి రావడం వలన సమస్యలు పరిష్కారం వేగవంతం అవుతుంది అని అన్నారు. భూ సమస్య పరిష్కారం కోసం వచ్చిన రౌతు అనిత అనే మహిళ యొక్క భూ సమస్యను అక్కడికక్కడే కలెక్టర్ పరిష్కరించారు. మరి కొంతమంది సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తహసిల్దార్ మండడి మహేందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రమేష్, ఎమ్మార్ఐ దైద స్వప్న, ఏ ఆర్ ఐ సుందరి మట్టయ్య, డిటి ధరావతు లాలు, సీనియర్ అసిస్టెంట్ చెన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసేలా రైతు వేదికల మార్పు

**శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ,మార్చి06, ( ప్రజా జ్యోతి ): గత ప్రభుత్వంలో వృధాగా మారి రైతు వేదికలను రైతులకు మేలు చేసే వేదికలుగా మార్చి కాంగ్రెస్ ప్రభుత్వంచొరవ చూపిందని, రైతు వీడియో కాన్ఫరెన్స్ ద్వారారాష్ట్రవ్యాప్తంగా రైతులకు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు అందుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు.బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ కు ముఖ్య అతిథిగా ఆర్డీవో బి చెన్నయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజాధనంతో కట్టిన రైతు వేదికలను ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే భవనాలుగా తీర్చిదిద్దారు. ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున రైతు వేదికలను ఎంపిక చేశారు. వాటిలో మిర్యాలగూడ నియోజకవర్గానికి గాను పట్టణంలోని రైతు వేదికను ఎంపిక చేశారు. రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులోకి వచ్చిన నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు రైతులకు వివరిస్తారని



దీనివల్ల రైతులు మెరుగైన దిగుబడిని సాధించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా సక్రమంగా నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుందని రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వాలు రైతునేస్తం, రైతుబంధు అని పేర్లు పెడుతున్నారని,పేరుకు తగ్గట్టు రైతుకు ఆదరణ లేదని రైతులు అన్నారు. తమది గత ప్రభుత్వ లెక్క మాటల ప్రభుత్వం కాదని, రైతు శ్రేయస్సు కోసం అనేక పథకాలు అమలు చేసే ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే బిఎల్ఆర్ రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.నాగమణి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి మధుబాబు, పిఎ సిఎస్ చైర్మన్లు, రైతులు, మిర్యాలగూడ, దామరచర్ల వేములపల్లి, మాడ్గులపల్లి అడవిదేవులపల్లి మండల వ్యవసాయాధికారులు గుర్రం సరిత, కల్యాణచక్రవర్తి, ఋషియేంద్రమణి, అర్చన, సైదానాయక్ లు పాల్గొన్నారు.

# బీసీల రక్షణకొరకు ప్రత్యేకచట్టం తేవాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు సూచన**



పెన్ పహాడ్ మండలం మార్చి 6(ప్రజా జ్యోతి): బీసీలరక్షణ కొరకు ప్రత్యేక చట్టం తేవాలని బీసీ హక్కుల సాధనసమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి సూచన చేశారు. బుధవారం నాడు ఆయన బీసీనేత చిలక రాజు శ్రీనుతో కలిసి పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బీసీలు అంటే వెనుకబడ్డ తరగతులు వారు కాదని బీసీలు అంటే బ్యాక్ బోన్ క్లాస్సెస్ అని ఈదేశంలో ప్రజలు ఉపయోగించుకునే అన్ని రకాల వస్తువులు తయారు చేసేది బీసీ లేనన్న విషయాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలని కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, పద్మశాలి, చేనేత,మేర, గౌడ,యాదవ,, నాయి బ్రాహ్మణ, రజక వృత్తుల వారు సమాజానికి చేసే సేవలు అమూల్యమైనవని అందువల్ల బీసీ వృత్తుల వారికి 50 ఏళ్లకే ఆసరా పెన్షన్ అందించాలని ఎందుకంటే వారికి శారీరక శ్రమ ఎక్కువై అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి అని అందువల్ల వారికి 50 ఏళ్లకే ఆసరా కల్పించి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు.స్థానిక ఎన్నికల్లో గత ప్రభుత్వ తగ్గించిన రిజర్వేషన్లను పరిశీలించి జనాభా దామాషా ప్రకారం 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని, తహసిల్దార్ కార్యాలయం ద్వారా ఇస్తున్న కుల ధృవీకరణ పత్రాలు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలుగా చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలకు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఎంతమంది పిల్లలు ఉన్నా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని, ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని ధనుంజయ నాయుడు తన ప్రకటనలో కోరారు

## ఎల్ ఆర్ ఎస్ ఫీజును రద్దు చేయాలంటూ మునుగోడు చౌరస్తాలో ధర్నా

**ధర్నాలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల**

మునుగోడు మార్చి06(ప్రజా జ్యోతి): ఎల్ ఆర్ ఎస్ ఫీజును రద్దు చేయాలనీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తుందంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రం అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలిగే నక్కపై తాటి చెట్టు పైనుండి తాటిపండు పడ్డట్టు ఎల్ఆర్ఎస్ పేరుతో పేద ప్రజల నుండి అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ నిరుపేద రైతులు, సామాన్యుల నడ్డి విరుస్తూ రాష్ట్ర ప్రజలను దగా చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై విరుచుకుపడ్డారు. ప్రజాపాలనలో భాగంగా పేద ప్రజలకు అండగా ఉంటానని చెప్పి



మోసం చేసి వారిని నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా ఏమిటో చూపిస్తామని ప్రభుత్వానికి సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి అన్ని మండలాల నుండి ఎంపీపీలు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగులపహాడ్ మహాశివరాత్రి జాతరకు సర్వంసిద్ధం

పెన్ పహాడ్ మండలం మార్చి 06(ప్రజా జ్యోతి): పురాతనమైన కాకతీయుల పాలన నుండి అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన నాగులపహాడ్, మహాశివరాత్రి జాతరకు శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయ దేవస్థానం మహాశివరాత్రి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది.వేద పండితులు పురోహితులు ఇరువంటి యాదగిరి లక్ష్మీ



నరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం కార్యక్రమం కి ఆలయం ముస్తాబైంది.ఈ నెల 07 నుండి ఐదు రోజులపాటు నిర్విరామంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే ఆలయం శోభను సంతరించుకోగా, జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నాగుల పహాడ్ లోని చలువరాతి శివలింగం కాకతీయుల కాలం నాటిదని ఇక్కడి శిలాశాసనాల ద్వారా అర్థమవుతుంది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పురాతన శివలింగం,అర్ధ నారీశ్వర రూపం వంటి ఎన్నో ప్రత్యేకతలు ఉండటంతో భక్తులు దక్షిణ కాశీగా భావిస్తుంటారు.ఏటా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వేలాదిగా భక్తులు పోటెత్తుతారు.ఐ దు రోజుల జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి గ్రామీణ ,కబడ్డీ, కోలాటం, వాలీబాల్, పోటీలు,ఎల్ ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో రాత్రి సైతం వీక్షించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంకరమద్ది దామోదర్ రెడ్డి, సంకరమద్ది శ్రావణ్ రెడ్డి, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య, పోగుల జానయ్య గౌడ్,సంకరమద్ది పుల్లారెడ్డి, ఏపూరి నగేష్, ఏదుళ్ల రామ్ రెడ్డి, కుర్రి శ్రీనివాస్, కందుకూరి నరేష్ రెడ్డి, మీసాల నాగయ్య, రాయిలి శ్రీనివాస్, నారాయణ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు గ్రామాల ప్రగతికి కృషి చేయాలి

**ఎంపీపీ గూడెపు శ్రీనివాస్**

హుజూర్ నగర్, మార్చి 6 (ప్రజా జ్యోతి): అన్ని శాఖల అధికారులు గ్రామాల ప్రగతికి కృషి చేయాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను




ఆదేశించారు. ఉపాధి హామీ పని దినములు అర్హులైన ప్రతి ఒక్కరికి కల్పించాలని తెలిపారు. అన్ని శాఖలపై సంబంధిత శాఖ అధికారులతో ప్రగతి పై చర్చించారు. ఈ సమావేశం లో జడ్.పి.టి.సి. కొప్పుల సైదిరెడ్డి, వైస్ యం.పి.పి. సింగతల సైదమ్మ , యం.పి.టి.సిలు ముడెం గోపి రెడ్డి, వల్లభనేని విజయ లక్ష్మి, రణపంగ కాశమ్మ ,మచ్చ వెంకటేశ్వర్లు , చీకూరి రాజారావ్, యం.పి.డి. ఓ . పి.లావణ్య, వివిధ శాఖల అధికారులు ,గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు

**గంజాయి సేవించే వ్యక్తులకు సీఐ కౌన్సిలింగ్**

హుజూర్ నగర్, మార్చి 6 (ప్రజా జ్యోతి): సర్కిల్ పరిధిలో గంజాయి సేవించిన మరియు రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సీఐ చరమందరాజు అన్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయం నందు గంజాయి సేవిస్తున్న వ్యక్తులకు సీఐ ప్రత్యేక కౌన్సిలింగ్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంజాయి అలవాటు వదిలేసి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు.తల్లిదండ్రులు కూడా పిల్లలను పెచ్చరిస్తూ,ఉన్నత విషయాల పట్ల పిల్లలను ప్రోత్సహించాలి,మహిళల పట్ల సోదరి భావాలను పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య, వివిధ మండలాల ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







ప్రజాజ్యోతి

27 Feb 2024 - Page 6

కరెంట్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం

## ప్రజా జ్యోతి కథనానికి ఎఫెక్ట్

మోతె మార్చి 6 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద కరెంటు తీగలు చాలా ప్రమాదకరంగా ఉండడమే కాకుండా ఇంటి కప్పు పై కనీసం కొద్దిగా ఎత్తులో 11 కేవీ లైన్ ఉండడంతో ప్రాణాలకు ఇబ్బంది కలిగిస్తుందని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో ఈనెల 26 తారీఖున కరెంట్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల శాపం.. అనే వార్త ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించడంతో అధికారుల తక్షణమే స్పందించి నూతన స్తంభాలను ఏర్పాటు చేసి కరెంటు లైన్ ను నూతనంగా లాగినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు, పలు సామాజిక కథనాలను వెలికి తీస్తున్న ప్రజా జ్యోతి దినపత్రికను పలువురు గ్రామస్తులు కృతజ్ఞత తెలుపుతూ అభినందిస్తున్నారు.

## ఎల్ఆర్ఎస్ బారం తగ్గించే వరకు బిఆర్ఎస్ పోరాటం

కోదాడ టౌన్ మార్చి 6 (ప్రజా జ్యోతి): ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కోదాడ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. బుధవారం కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నయా



నగర్ పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం ఎక్స్ రోడ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తూ ఎక్స్ ఖమ్మం రోడ్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పేరిట 25 లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ.20 వేల కోట్ల వరకు వారి రక్త మాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఎల్ఆర్ఎస్ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లా డినరు అని ఆయన అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్



## తుంగతుర్తిలో మెయిన్ రోడ్డు పై సెంట్రల్ లైటింగ్ సిస్టం

**నాలుగు కోట్ల నిధులు విడుదల**

**త్వరలో పనులు ప్రారంభం.**

తుంగతుర్తి మార్చి 6 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్ పై డివైడర్ ఏర్పాటుచేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరయ్యాయని ఆర్ అండ్ బి ఎస్ ఈ. రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అధికారులతో కలిసి మెయిన్ రోడ్డు పై ఉన్న బ్రిడ్జి తో పాటు రోడ్డును పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ విగ్రహం నుండి కోర్టు వరకు రోడ్డును వెడల్పు చేసి డివైడర్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఇట్టి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని నేషనల్ హైవే వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. దీనికోసం నిధులు విడుదల అయ్యి టెండర్ కూడా పూర్తి అయిందని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ పద్మావతి, ఏఈ యుగంధర్, మాజీ సర్పంచ్ సంకినేని రవీందర్రావు,కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

**ఎంపీడీవో ఇమామ్**



నడిగూడెం, మార్చి 5, ప్రజా జ్యోతి: వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ అధికారులను కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నీటి ఎద్దడి పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రాష్ట్రంలో ఇటీవల ఎండలు బాగా పెరగడంతో ప్రధాన జలాశయాల్లో కనీసం నీటి లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు సరఫరా చేయాలని, అవసరం ఉన్న చోట రూరల్ వాటర్ స్కీం కింద రైతుల వద్ద నుంచి బోర్లను అద్దెకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని , ఆర్డబ్ల్యూస్ ఏ.ఈ, మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ, స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు....

# రైతు నేస్తం రైతు కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులకు అండగా వ్యవసాయ శాఖ**

**రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్**

**అనుసంధానం ఎంతో ప్రయోజనం**





కోదాడ టౌన్ మార్చి 6 (ప్రజా జ్యోతి): రైతులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పరిశోధన కేంద్రాల నుంచి నేరుగా అందించాలనే ఉద్దేశంతోనే రైతు వేదికలకు ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ని మంజూరు చేసిందని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్యా, మండల నోడల్ అధికారి కిషన్ లు అన్నారు. బుధవారం కోదాడ మండలం కాపు గల్లు రైతు వేదిక లో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన విడియో కాన్ఫరెన్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులు అధిక దిగుబడులు పొందడానికి ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజగోపాల్ రావు, కోదాడ ఎంపీడీవో సుబ్బారావు,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సహకార సంఘం చైర్మన్ లు ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి సూర్యం, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, అని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, రేపూరి వెంకటాచారి, కోదాడ ఏవో రజని, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మునగాల మార్చి 6 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఉన్న బిక్కసాని వీరయ్య- కాంతమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల కొక్కిరేణిలో స్వపరిపాలన దినోత్సవంను విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా తయారై వివిధ క్లాసులకు బోధించడం జరిగింది. తర్వాత ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది .తర్వాత గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఈ వయసు నుండే కొన్ని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాల కోసం తగినంత శ్రద్ధతో చదువుతూ అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. ఈనాటి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు శ్రీమతి అన్నపూర్ణ, ధనలక్ష్మి ఆయా చిన్నమ్మ మధ్యాహ్న భోజన వర్కర్ భద్రమ్మ పాల్గొనడం జరిగింది.

## జేజే నగర్‌లో తీవ్రమైన మంచినీటి కొరత

చిలుకూరు: మార్చి 6(ప్రజాజ్యోతి): చిలుకూరు మండల కేంద్రంలోని జేజే నగర్ కాలనీలో గత వారం రోజులుగా తీవ్రమైన మంచినీటి కొరత ఏర్పడినందున ఆ కాలనీ ప్రజలు స్థానిక ఎంపీటీసీ వడ్డేపల్లి కళ్యాణి కోటేశ్వరరావు బుధవారం తెలియజేయడంతో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని జేజే నగర్ కాలనీలో గత రెండు వందల సంవత్సరాల నాటి బెడంబావి నేటి వర్ష బావి పరిస్థితుల వలన తరతరాలుగా వస్తున్న బావి ఎండిపోవడంతో తీవ్రమైన మంచినీటి ఎద్దడి నెలకొన్నందున బావి పూడిక పనులు చేపట్టడం జరిగిందన్నారు వీలైనంత త్వరగా భావి పనులు పూర్తి చేసి జేజే నగర్ కాలనీకి మంచినీటి కొరత లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్లు, సిద్దెల రాములు, గజ్జి అనసూర్య ముత్యాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ప్రభుత్వం విరమించుకోవాలి

**ప్రజలపై ఆర్థిక భారం మోపడానికి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను వాడుకుంటోంది**

**మంత్రుల మాటలన్నీ ఉత్తి మాటలేనా**

**నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**




హుజూర్ నగర్ మార్చి 06(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పట్టణంలో పోరుబాటకు దిగారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రస్తుత మంత్రిమండలిలో ఉన్న మంత్రులు నో ఎల్ఆర్ఎస్, నో బిఆర్ఎస్ అని చెప్పి ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి మార్చి 31లోగా క్రమబద్ధీకరణ ప్రక్రియను ముగించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను వాడుకుంటోందని అన్నారు. బి.ఆర్.యస్ పథకాలకు ఆనాడు అడ్డు చెప్పి ఇప్పుడు అవే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు నాలుక మడతేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని ఉచితంగా భూములు క్రమబద్ధీకరిస్తామని ఉత్తమ్ చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు , జెడ్పిటిసిలు,ఎంపిపి లు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించిన వైస్ ఎంపీపీ



మునగాల మార్చ్ 6 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి ఎస్సీ కాలనీ లో 10వ వార్డు నందు ఐదు లక్షల వ్యయం తో డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో అంతర్గత మౌలిక వసతులు సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులు ఎమ్మెల్యే యన్. పద్మావతి రెడ్డి సహకారంతో అన్ని విధలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీ నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు.జిల్లేపల్లి బాలకృష్ణ,కోండమీది గుర్వయ్య,కోట వెంకటేశ్వర్లు, మాతంగి విజయ్ కుమార్,జిల్లేపల్లి వెంకటేష్, సోమపంగు గోపి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ఘనంగా విజయ ఏకాదశి నగర సంకీర్తన

రాజపేట, మార్చి 6(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రియ భగవత్ భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ నగర సంకీర్తన చేయడం జరిగినది భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగినది ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు ,సామల భాస్కర్ , బొద్దుల వెంకటేశం బింగి శివరాజ్ , కటకం సంతోష్ ,చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం ,బిజ్జాల ఈశ్వర్ ,ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్ ,దుడుక బాలాజీ ,బింగి అశోక్ , రేగొండ వెంకటేశం, బూరేల శ్రీనివాస్ చిప్ప సుదర్శన్ మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు ,బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్ ,బొడ్డు పాండరి,బల్ల నాగభూషణం,ఆడెపు శివ ,చేన్న నరసింహులు ,లోక శ్రీనివాస్, సామల రమేష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వేసవిలో నీటి సమస్యపై ఎంపీపీ అధ్యక్షతన సమావేశం




మునగాల మార్చి 6 (ప్రజా జ్యోతి):మునగాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేసవి కాలంలో నీటి యద్దడి సమస్య పై మండల పరిషత్ అధ్యక్షులు యలక బిందునరేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది.

ఇట్టి సమావేశం నకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్ దీన్ దయాళ్, మండల తహశీల్దార్ వి.ఆంజనేయులు ,మిషన్ భగీరథ డీ ఈ, మిషన్ భగీరథ ఏ ఈ,మండల పంచాయతీ అధికారి భూపాల్ రెడ్డి ,అన్ని గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలి

**ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి**



మునగాల మార్చి 6 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం విద్యుత్ బిల్లులు జీరో రానివారికి మరల దర కాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి జీరో బిల్లు వచ్చే విధంగా చూస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే రమేష్ దీన్ దయాల్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల వైద్యకర్చులకై భరోసా ఎల్ఓసి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 06 (ప్రజాజ్యోతి):పేద ప్రజల వైద్యకర్చులకై తెలంగాణ ప్రభుత్వం అందించే భరోసా ఎల్ఓసి అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మామిల్లగూడెం గ్రామానికి చెందిన పలసమోని లావణ్యకు శస్త్రచికిత్స గాను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష యాభై వేల రూపాయల ఎల్ఓసి చెక్కుని బుధవారం హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులు కుటుంబానికి ఎమ్మెల్యే కుంభం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మోటే బాలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

నాంపల్లి,మార్చి,06(ప్రజాజ్యోతి): మండల కేంద్రం లోని మేళ్లవాయి గ్రామంలో బుధవారం విశ్వాసనీయ సమాచారం మేరకు నాంపల్లి పోలీసులు బెల్ట్ షాప్ లపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలు భాగంగా మద్యం పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, బైండవర్ చేసినట్లు స్థానిక ఎస్సై బి.లచ్చి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.







# చిలుకూరు పి.ఎ.సి.ఎస్ ను సందర్శించిన నాబార్డు బృందం

చిలుకూరు : మార్చి 6 (ప్రజాజ్యోతి): చిలుకూరు పి.ఎ.సి.ఎస్ ను బుధవారం నాబార్డ్ అధికారులు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పి.ఎ.సి.ఎస్ లు అన్ని కంప్యూటరీకరణ అయినవి అని పి.ఎ.సి.ఎస్ చిలుకూరు దీర్ఘకాలిక, స్వల్పకాలిక మరియు బంగారు ఆభరణాల తాకట్టుపై లోన్స్ ఇవ్వడం ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నది. పి.ఎ.సి.ఎస్ చిలుకూరు పూర్తి కంప్యూటరీకరణ చెంది ఉన్నది. ఇంకా అభివృద్ధి పథంలో నడపడానికి నాబార్డు నుంచి నిధులను ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. రైతులకు ఉపయోగపడే సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సోమనాథ్ చట్రాజి, జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ ఇన్ సత్యనారాయణ, ఎం వినయ్ కుమార్, డిసిసిబి మేనేజర్ సుధాకర్, ఫీల్డ్ ఆఫీసర్, సంఘ అధ్యక్షులు ఏ జనార్ధన్, సంఘ కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్స్ కే సోమయ్య, కే రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ ధర్నా

**మండల తహసిల్దార్కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి**




ఆలేరు, మార్చి 6, (ప్రజా జ్యోతి): పేదలకు ఎల్ఆర్ఎస్ ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఎల్ఆర్ఎస్ పై మాట తప్పి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాము ధర్నా నిర్వహిస్తున్నామని, పేదలకు ఎల్ఆర్ఎస్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షరతులతో కూడిన వినతి పత్రంను మండల తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, గంగుల శ్రీనివాస్ యాదవ్, బీసు చందర్ గౌడ్, బోట్ల యాదగిరి, పోల గాని వెంకటేష్ గౌడ్, ఎంపీపీ జడ్పిటిసిలు పల్లె వెంకట్ రెడ్డి, గోపాల్ గౌడ్, తోటకూరి అనురాధ, ఆలేరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, నాయకులు మొరిగాడి వెంకటేష్ గౌడ్, ఆడెపు బాలస్వామి, గేదపాక నాగరాజు, మోగులగని గాని మల్లేష్ గౌడ్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఇమ్మడి రాంరెడ్డి, ఎండి ఖలీల్, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పోల గాని వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.

# పెండింగ్ దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆర్డీవో సూర్యనారాయణ.**



మునగాల మార్చ్ 6 (ప్రజా జ్యోతి): మునగాల మండలం లోని ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, జరగబోయే ఎమ్మెల్సీ ఎంపీ ఎలక్షన్లపై రివ్యూ నిర్వహించిన కోదాడ ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ వి. ఆంజనేయులు తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**తూముల సురేష్ రావు**

పెన్ పహాడ్ మండలం మార్చి 6(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని భక్తలాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను పెన్పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆశీర్వదించారు.



# ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి, ఎడమకాలకు నీరు విడుదల చేయాలంటూ....బిఆర్ఎస్ ధర్నా

మిర్యాలగూడ,మార్చి 06, ( ప్రజా జ్యోతి ): ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని, సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట కాపాడాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలో బుధవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భముగా భాస్కర్ రావు మాట్లాడుతూ భూములను ఉచితంగా క్రమబద్ధీకరించాలని, ఎల్ఆర్ఎస్ ఉచితం అమలు చేసేంతవరకు ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలన్నారు. జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఎలాంటి ఉద్యమాల కైనా వెనకాడమన్నారు.



ఈ ధర్నా కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, నల్గొండ జి ల్లా రైతు అనుబంధ సంఘం మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పిటిసి కుర్ర సేవి యా నాయక్, నల్గొండ జిల్లా జడ్పీ కోఆప్షన్ మెంబర్ మో సీన్ అలీ, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ,మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్ష , కార్యదర్శులు పెండ్యాల పద్మ, కొడాటి రమా, రాఖీ పెరుమళ్ల, అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పట్టణ, అన్ని మండలాలలో అన్ని విభాగాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి సందర్శించిన కొలంబియా పర్యాటకులు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 06 (ప్రజాజ్యోతి): కొలంబియా దేశ టూరిస్ట్ ల బృందం వల్గర్ అండ్ గ్రూప్ చెందిన తొమ్మిది మంది పర్యాటకులు భారతదేశ పర్యటనలో భాగంగా చేనేత పరిశ్రమలు తిలకించడానికి బుధవారం భూదాన్ పోచంపల్లి పర్యటించారు. ఈ సందర్భంగా కళాపూర్ లోని చేనేత యూనిట్ని సందర్శించి




అనంతరం టూరిజం చేనేత సహకార సంఘంతో పాటు వివిధ దుకాణ సముదాయాలను సందర్శించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు.

## బీఎస్పీ - బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు సిగ్గుచేటు

**కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్**

నల్లగొండ మార్చి 06(ప్రజాజ్యోతి): బీఎస్పీ–బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు సిగ్గుచేటను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్ విమర్శించారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ దొరల పాలనపై నిరంతరం విమర్శలు చేసి, గత ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఇప్పుడు కెసిఆర్ లో కనిపించే మంచి ఏమిటని ప్రశ్నించారు. బీఎస్పీ పార్టీని కెసిఆర్ దగ్గర తాకట్టు పెట్టాడని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విధానాల వలన గత శాసనసభ ఎన్నికల్లో బీఎస్పీ రాష్ట్రంలో ఒక్క



సీటు కూడా గెలవలేదని అన్నారు. బీఎస్పీ– బీఆర్ఎస్ పొత్తు వలన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పై బిఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎల్ఆర్ఎస్ ను తీసుకు వచ్చిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోపిడికి పాల్పడిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక బీఆర్ఎస్ అనేక ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. ఈ విలేకరుల సమాజంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడికార్తిక్, తోలకొప్పుల గిరి, కత్తుల సైదులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

నడిగూడెం, మార్చి 6 ,ప్రజా జ్యోతి: మండల పరిధిలోని రత్నవరం తెల్లబెల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించుడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు మోలుగురి గోపి మాట్లాడుతూ ప్రతి తమకుటుంబ ఆరోగ్యం అవసరాలకోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందులు ఉపయోగించకుండా సహజ సిద్ధ పద్దతుల తో తెగుళ్లను, పురుగులను నివారిచ్చుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే నేల ఆరోగ్యాంగా ఉంటే పంట ఆరోగ్యంగా ఉంటుందన్నారు. నేల సారం పెరగలంటే పచ్చిరొట్ట సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి, రాంరెడ్డి కన్నీబోయిన రామారావు, శ్రీనివాస్, కొల్లు భుజంగారావు, చుక్క బాబురావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడిగా చింత పవన్

నల్లగొండ మార్చి 06(ప్రజాజ్యోతి): ఎన్ ఎస్ యు ఐ నల్లగొండ పట్టణ అధ్యక్షులుగా చింత పవన్ ను నియమించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో చింత పవన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షుడు మనిమద్దే సాయిరాం, టౌన్ ఉపాధ్యక్షుడు టోనీ, ఎన్ ఎస్ యు ఐ నల్గొండ జనరల్ సెక్రెటరీ మురళి పాల్గొన్నారు.



## రైతాంగానికి వెంటనే రుణమాఫీ చేయాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మండల కార్యదర్శి మాలోతుబాలు నాయక్

మఠంపల్లి మార్చి 06 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బుధవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మఠంపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ కాకపోవటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం రెండు లక్షల రూపు రుణాలు అన్నిటిని మాఫీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు కేవలం మూడు ఎకరాలకు మాత్రమే ఇచ్చారని మిగిలిన రైతులకు రైతుబంధు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి,సయ్యద్ రన్ మియా,కే వెంకట్ రెడ్డి,పొడిచెట్టి రాము,పొదిలి రవి,చల్ల లింగయ్య,బి శంబయ,అప్పయ్య పాల్గొన్నారు.



## వైరల్ ఫీవర్తో మంచం పట్టిన దిలావపూర్

**హెల్త్ క్యాంప్ ఏర్పాటు**

దామరచర్ల, మార్చి 06, (ప్రజా జ్యోతి): దామరచర్ల మండలం దిలావపూర్ లో వైరల్ ఫీవర్ తో గ్రామస్తులు జ్వరం, కాళ్ల నొప్పులు తదితర రోగాలతో మంచం పట్టారు. సమస్యను అదే గ్రామానికి చెందిన జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దామరచర్ల ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ నాగేశ్వరావు తో మాట్లాడి బుధవారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బెజ్జం సాయి హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న ప్రజలందరికీ పరీక్షలు చేయించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, అంజమ్మ, సరిత,శారద తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలి

**తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ,మార్చి 06, ( ప్రజా జ్యోతి ): రానున్న పార్లమెంట్ ఎన్నికలలో నల్గొండ పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నల్గొండ జిల్లాలో ఒక్క బీసీ ఎమ్మెల్యే కూడా లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. కనీసం నల్లగొండ ఎంపీ స్థానాన్ని అయినా బీసీల కేటాయించాలని కోరారు. రాజకీయ పార్టీలు స్పందించి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఎన్ని పార్లమెంట్ స్థానాలు కేటాయిస్తారో తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ల పొడి శ్రీనివాస్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, పగిళ్ల అనిల్ కుమార్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందించాలి

**సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబుగౌడ్**



పెన్ పహాడ్ మండలం మార్చి 6(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో ఎండిపోతున్న పొలాలను పరిశీలించిన సిపిఎం పార్టీ మండల నాయకులు.. శ్రీరామ్ సాగర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి కాబట్టి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు.ఎండిపోతున్న పంట పొలాలతో పాటు రైతు గోస చూడాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబుగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొండమీది రాములు అనే కౌవులు రైతు 10 ఎకరాల భూమిని కౌలుకు చేయగా 9 ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందని పెట్టుబడి 3 లక్షల వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.మాతో పాటుగా చుట్టు పక్కల రైతులు కూడా పెట్టుబడులు పెట్టి ఉన్నారని రైతులు, కౌలు రైతులు సాగర్ నీళ్ల వస్తాయని ఆశతో పంట పొలాలు చేసినారు చివరి దశలో నీరు రాకపోవడంతో పొలాలు ఎండి భూమి నేర్రెలు భారయి ఒకొకరు పది నుండి పన్నెండు ఎకరాల వరకు చేసి లక్షలు పెట్టుబడి పెట్టి తల పట్టుకొని గోరున ఏడుస్తున్నారు. మరి కౌలు రైతులు మాత్రం చాలా ఇబ్బందులు పడుతున్నారు అటు రైతుకు కౌవులు ఇవ్వాలి ఇటు పెట్టుబడికి పెట్టి నష్టపోవాల్సి వస్తుందని తక్షణమే ప్రభుత్వం ఎకరానికి 30,000 వేలు చొప్పున నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని, భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లు,బావులలో నీరు లేక రైతుల వరిపొలాలు వందల ఎకరాల్లో ఎండిపోతున్నాయి. కావున తక్షణమే చిన్న సన్నకారు రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల మంచి నీటి సమస్య తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే పరిష్కారం చేయాలనీ కోరుతూ గురువారం ఉదయం పది గంటలకు మండల కమటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా జరుగుతుంది. పంట పొలాలు ఎండిపోయిన రైతులందరూ కూడా రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీది రాములు, రైతులు వెన్న వెంకటరెడ్డి, నలబోలు గోపిరెడ్డి, సింగం గోపయ్య, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లికి ఐఐహెచ్ టి సెంటర్ తరలించాలని వినతి

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 06 (ప్రజాజ్యోతి): చేనేత కళాకారులు హస్త కళాకారులతో ఎన్.సి.ఐ సెంటర్లో కేంద్ర చేనేత జోలి శాఖ మంత్రి వందన జర్ధోషి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత నాయకులు తడక రమేష్ జోలి శాఖ మంత్రి వందన జర్ధోషిని ప్రత్యక్షంగా కలిసి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సెంటర్ను తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా ఆ సెంటర్ పోచంపల్లి



హ్యాండ్లూమ్ పార్క్ తరలించాలని ఆమెను కోరారు. సమర్థ పథకాన్ని చేనేత కార్మికులు లబ్ధి పొందుతున్నారని మరింత నైపుణ్యాలను అందించాలని వీవర్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ తెలంగాణ హెడ్ అరుణ్ కుమార్ కు ఆయన విన్నవించారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు సీజ్




నడిగూడెం, మార్చి6, ప్రజా జ్యోతి: ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్ ఐ జి అజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని రామాపురం రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 190 లో అక్రమంగా మట్టిని త్రవ్వి తరలించుకొని వెళ్తున్నారని విశ్వసనీయ సమచారం మేరకు మండల రెవెన్యూ సిబ్బంది వెళ్లి 4 టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా 4 టిప్పర్ లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా మట్టిని, ఇసుకను తరిలించిన వారి పైన చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు.



## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కౌన్సిలర్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి**



హాలియా,మార్చి6(ప్రజాజ్యోతి) : వాతావరణంలో మార్పులు సంభవించడం వలన గ్రామాలలో ప్రజలు జ్వరాలు,వంటి నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు.దీంతో బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట ప్రజలు ప్రతి ఇంటిలో జ్వరాలు,ఒంటినొప్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటూ పంటలు లేక వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా డబ్బులు లేక వైద్యం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఎ ఆపద వచ్చినా నేనున్నానంటూ గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.దీంతో గ్రామంలో తీవ్ర జ్వరాలు,ఒంటి నొప్పులతో బాధపడే రోగులు వైద్య శిబిరానికి విచ్చేసి సంబంధిత డాక్టర్లను కలిసి ఉచిత రక్త పరీక్షలు చేయించుకొని ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా అనుపమ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు చెప్పారు.ఈ కార్యక్రమంలో చాపల శ్రీనివాస్,కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, చాపల సైదులు,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చే కంప్లైంట్ పై విచారణజరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలి

**పోలీసులు సివిల్ వివాదాల్లో తల దూరితే వేటు తప్పదు**

**రాచకొండ సీపీ తరుణ్ జోషి**



యాదగిరిగుట్ట,మార్చ్ 6 (ప్రజాజ్యోతి): బుధవారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు,మరియు సామాన్య ప్రజలకు అందిస్తున్న,సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ యాదాద్రి జోన్ పరిధిలోని యాదగిరి గుట్ట,పోలీస్ స్టేషన్ ఆలేరు పోలీస్ స్టేషన్ తో పాటు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం కంట్రోల్ రూమ్,సందర్శనతో పాటు దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. అనంతరం,అధికారులు మరియు,సిబ్బందితో మాట్లాడి యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి,భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసు కున్నారు.స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్,పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. యాదాద్రి దేవాలయ సెక్యూరిటీ ఏర్పాట్లు సమీక్షించారు. అలాగే పోలీసులు సివిల్ వివాదాల్లో తల దూర్చితే వేటు తప్పదని హెచ్చరించారు.మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని,ఎంతటి వారైనా సరే వారిని విడిచి పెట్టె ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి,రాజేశ్ చంద్ర,ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వాడపల్లి వద్ద 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత




దామరచర్ల,మార్చి 06, ( ప్రజా జ్యోతి): అక్రమంగా ఆంధ్ర కు తరలించకపోతున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, బొలెరో వాహనాన్ని,ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు.బుధవారం తెల్లవారుజామున వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఐదుగురు వ్యక్తులు మహేంద్ర బొలెరో వాహనంలో 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తెలంగాణ నుండి దాచేపల్లి వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని, వాహనాన్ని, నిందితులను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ అక్రమ దందాలకు పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం



గరిడేపల్లి మార్చి 06(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం %×ఙ××% నిర్వహిస్తున్నటువంటి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా 6 వ రోజుకి చేరుకుంది.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం,కాల్వ పల్లి గ్రామాలలో అధికారిక విద్య,సాధారణ ఉపాదిలో లేని యువత సమాచారం కోసం సర్వే నిర్వహించడం జరిగింది. అలాగే ఉన్నత పాఠశాలలో ఏడు,ఎనిమిది,తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులకు రక్త వర్గాలు( %ఎశ్రీశీస స్త్రతీశీబజూం%) ఐడెంటిఫికేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాసరావు,డాక్టర్ నాగేష్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



## పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్**



భువనగిరి,మార్చ్ 6 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపల్ మరియు మండల నూతన అధ్యక్షులు నియామకం ప్రకటించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చౌటుప్పల్ మున్సిపల్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చౌటుప్పల్ మండలం,చినుకాని మల్లేష్ యాదవ్,పోచంపల్లి మున్సిపల్ డబ్బికారు సాహెష్పోచంపల్లి, మండలం రాజు యాదవ్, భువనగిరి మున్సిపల్ రత్నపురం,బలరాం సంసాన్ నారాయణపురం,సుర్వి రాజు గౌడ్,అడ్డ,గూడూరు మండలం నానబోతు,సైదులువలిగొండ మండలం బోల్ల సుదర్శన్, బీబీనగర్,మండలం ఇంజ మూరి,ప్రభాకర్ లను నియమి స్తున్నట్టు,బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగినసమావేశంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా పై నమ్మకం తో మమ్మల్ని నియమించిన, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

## ఉనికి కోసమే బిఆర్ఎస్ పాట్లు

**మతి భ్రమించి మాయమాటలు చెబితే ప్రజలు నమ్మరు**

**మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**

హుజూర్ నగర్ మార్చి 06(ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో బిఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవడానికి ధర్నాలు రాస్తారోకోలు చేస్తుందని హుజూర్ నగర్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. బుధవారం ఎల్ఆర్ఎస్ పై టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేస్తున్న నిరసనలను వ్యతిరేకిస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ ని తీసుకొచ్చింది బీఆర్ఎస్ పార్టీ నేనని ఎల్ఆర్ఎస్ స్కీం కి సరైన విధివిధానాలు లేక రిజిస్ట్రేషన్స్ నిలిపివేసి ప్రజల్ని తీవ్ర ఇబ్బందులు పెట్టి మానసిక క్షోబకి గురి చేశారనీ అన్నారు. 25 లక్షల 44 వేల దరఖాస్తులను పెండింగ్లో పెట్టి ఇప్పుడు అదే పార్టీ రోడ్లపై ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్లియర్ చేయాలని నిర్ణయించడంతో ప్రభుత్వ నిర్ణయంతో 20 లక్షల మంది దిగువ, మధ్యతరగతికి చెందిన దరఖాస్తుదారులకు ప్రయోజనం చేకూరనున్నది అని అన్నారు. రాబోయే కాలంలో భారీగా రిజిస్ట్రేషన్స్ జరగనున్నాయి ప్లాట్లు చేతులు మారడంతో పాటు నిర్మాణ యాక్టివిటీ కూడా ఊపందుకుంటుందన్నారు.

మూడున్నర ఏళ్ల ఎదురుచూపుకి తరలించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుండడంతో ఉనికిని కోల్పోతున్నమనే భయంతో బిఆర్ఎస్ నాయకులు రోడ్లపైకి వచ్చారు అని రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా బిఆర్ఎస్ నాయకులు మాటలు విని మోసపోయే పరిస్థితిలో లేరని విమర్శించారు.



# అన్ని రంగాల్లో మహిళలు దూసుకెళ్తున్నారు

**ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 06, (ప్రజాజ్యోతి) : నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్



నారాయణపురం మండల కేంద్రంలో మహిళ ఉద్యోగులు అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీని అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ చందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళల పట్ల వివక్షత కొనసాగేదన్నారు. నేడు మారుతున్న కాలంలో మహిళలు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని తెలిపారు. మహిళలు అభివృద్ధి చెద్దితేనే కుటుంబం, దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, హెల్త్ సూపర్వైజర్ పుష్ప, అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీదేవి, నిర్మల, భార్గవి, అంగన్వాడీ టీచర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



మిర్యాలగూడ, మార్చి 06, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి ఎక్స్ రోడ్ లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని చిలుముల భాను ప్రసాద్ (23) మృత్యువాత పడ్డాడు.వన్ టౌన్ ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన మృతుడు భాను ప్రసాద్ స్థానిక మున్సిపాలిటీలో ఆటో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తాడని తెలిపారు. బుధవారం సుమారు నాలుగు గంటల సమయంలో నార్కట్ పల్లి- అద్దంకి రహదారిపై తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చింతపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీ కొట్టి ఈడ్చికెల్లడంతో, తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్థంభ పునః ప్రతిష్టాపన



నాంపల్లి,మార్చి,06 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజ స్థంభం కార్యక్రమానికి భక్తులు హాజరై దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 60వ శ్రీ లక్ష్మి రామకోటి గీత జ్ఞాన యజ్ఞం మార్చి 7,8న 60 హెూమగుండాలతో హెూమ యజ్ఞం నిర్వహించబడుతుందనీ యజ్ఞ హెూమ నిర్వాహక అధ్యక్షులు సంగెం పరంధాములు మరియు దయానంద గిరి స్వామి తెలిపారు. ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో దేవాలయంలో కుంభం మధన్ గోపాల్ రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన రాత్రి 9 గంటలకు పార్వతి, పరమేశ్వర్ ల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని, మార్చి 9న ఉమా నాగలింగేశ్వర స్వామి రథోత్సవం జరుపబడుతుందని తెలిపారు. ఈ ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో ధ్వజస్తంభ దాత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ దంపతులు, దేవాలయ గౌరవ అధ్యక్షులు పూల వెంకటయ్య, దేవాలయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, వైస్ చైర్మన్ వీరమళ్ళ నాగరాజు, గౌరవ సలహాదారులు కోట రఘునందన్, స్థానిక వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, కర్నాటి నాగరాజు ,అలంపల్లి ఆనంద్, కన్వీనర్ పానగంటి వెంకటయ్య, స్థానిక ఎస్సై లచ్చిరెడ్డి, పున్నం కోటేశ్వర్, పూల యాదగిరి, శ్రీను, రాజు, చత్రపతి, పరమేష్ ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రాచకొండ ఉరుసు గంధం ఊరేగింపు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 06, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలోని గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు గంధం ఊరేగింపుతో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం నుంచి ప్రత్యేక పూజల అనంతరం గంధం ఊరేగింపు బుధవారం ప్రారంభమైంది. ఈ గంధం ఊరేగింపు



రాచకొండలోని దర్గా వరకు సాగింది. దీనితో ఐదు రోజుల పాటు ఉరుసు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, మందు గోల బాలకృష్ణ, జక్కడి చంద్రారెడ్డి, ఎండి అక్బర్, బాలు నాయక్, రహీం షరీఫ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్**

గరిడేపల్లి మార్చి 06(ప్రజా జ్యోతి): చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ అన్నారు బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి అబ్బిరెడ్డిగూడెం గ్రామ శివారులోని చాపల చెరువుని రైతులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నీరు లేకుండా పోయి నెర్రలు బారటం వలన సుమారు నాలుగు గ్రామాలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసి సాగర్ ఎడమ కాల్వ ద్వారా చెరువు నింపినట్లైతే అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం,సుభాష్ నగర్, లక్ష్మీపురం నాలుగు గ్రామాలకు తాగునీరుకి ఉపయోగపడుతుందన్నారు. చెరువు కింద 165 ఎకరాల విస్తీర్ణం ఉన్నదని,విస్తీర్ణం కూడా రెండు కార్లు పంట పండటానికి ఉపయోగపడేటట్టుగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు.చెరువు నింపడం వలన పశువులకి,వ్యవసాయానికి నీరు అందడంతోపాటు ఇందులో చేపలు పెంచడానికి కూడా అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని, త్వరలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరం వెంకటరెడ్డి,మల్లారెడ్డి నంద్యాల వెంకటరెడ్డి,రామ్ రెడ్డి,అవీరబోయిన వీరయ్య, సంద్ర బాలయ్య,చల్ల నాగయ్య, చింతలచెరువు రాములు, సీతారాములు నంద్యాల వీరారెడ్డి,గొల్ల వీరయ్య, నరసింహ,ఠాగూర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డిపోలో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ,మార్చి 06, ( ప్రజా జ్యోతి ): ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో బుధవారం డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ ఆధ్వర్యంలో ముందస్తు గా మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం రోజునే ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినం కూడా ఉండడం తో ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది విధి నిర్వహణలో పాల్గొనున్నారని అందువలన ముందస్తుగా మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగిందని మేనేజర్ పాల్ తెలిపారు. డిపోలో 52 మంది మహిళా కండక్టర్లు , అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సంధ్యారాణి ఉండగా, డిపోకు ఆర్థికంగా అధిక ఆదాయం తెచ్చిన మహిళా విభాగంలోరమణ ,సైదమ్మ, పుష్ప,ఆర్.వి లక్ష్మి ,కండక్టర్లను, సెక్యూరిటీ విభాగంలో జయలక్ష్మి ,వీరితో పాటు నిత్యము బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులు ధనలక్ష్మి మాధలాపురం, శోభారాణి సూర్యాపేట, మల్లమ్మ నేతాపురం, విద్యా తుంగపాడు, ఉష గుర్రంపోడు గ్రామాలకు చెందిన వారిని, మొదట మహిళ అసిస్టెంట్ మేనేజర్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంధ్యారాణి లను డి ఎం.పాల్ ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ యాదగిరి, ఆఫీస్ సూపరిండెంట్ యాదగిరి, సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాస్, మహిళా కండక్టర్లతోపాటు ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు.





# ఐదు సంవత్సరాల సమస్యకు పరిష్కారం

**ధరణిలో కొత్త మాడ్యూల్స్ వలన రైతులకు ఎంతో ఉపయోగం**

పెన్ పహాడ్ మండలం మార్చి 6(ప్రజా జ్యోతి): ధరణి దరఖాస్తుల పరిష్కారానికి త్వరగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. బుధవారం పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన రౌతు అనిత జిల్లా కలెక్టర్ ను కలిసి గత 5 సంవత్సరాలుగా తమ భూమి సమస్యపై తిరుగుతున్నానని నన్ను ఏ అధికారి పట్టించుకోవడంలేదని కలెక్టర్ కు విన్నవించుకుంది,వెంటనే కలెక్టర్ తాసిల్దార్ తో చెప్పి అనిత దరఖాస్తును పరిశీలించారు తన తల్లి నుండి సంక్రమించిన రెండు ఎకరాల భూమిని ఐదు సంవత్సరాల క్రితం వేరొక పేరు మీద నమోదు చేశారని అనిత కలెక్టర్ కు తెలిపింది. ఫైల్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కొత్త ధరణి మాడ్యూల్స్ ని పరిశీలించి తాసిల్దార్ కి పలు సూచనలు చేశారు.అనిత భూమి గురించి ఆక్కడె ఉన్న గ్రామ రైతులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.2008 లో తన తల్లి ఇచ్చిన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని అప్పుడు పాస్ బుక్ కూడా వచ్చిందని 2017 లో అట్టి భూమికి కొత్త పాసుపుస్తకాలు ఇచ్చే క్రమంలో వేరొకరి పేరు పై నమోదు చేశారని, అప్పటినుండి తిరుగుతుండగా కొత్త ప్రభుత్వం ఇచ్చిన ధరణి మాడ్యల్స్ లో మాలాంటి రైతుల సమస్యలు పరిష్కరించబడుతున్నవని, ప్రభుత్వం పెట్టిన ధరణి మాడ్యల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని అనిత అన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తనకు వెంటనే తన సమస్యను పరిష్కరించినందుకు ఆమె కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేందర్ రెడ్డి ఆర్ఐ మట్టయ్య స్వప్న అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## 10 జిపిఏ సాధించిన వారికి ప్రోత్సాహకాలు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**
**సోనిమా సక్రు సేవా సమితి ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నుల పంపణి**

మిర్యాలగూడ, మార్చి 06, (ప్రజాజ్యోతి): రానున్న పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోనిమా సక్రు సేవా సమితి ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారి డాక్టర్ ఆడోత్ శరత్ బ్రదర్స్ సహకారంతో టెన్త్ విద్యార్థినిలను పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పౌచ్ లను ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరీక్షలలో 10 జీపీఏ సాధించి న విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తానన్నారు. జ్ఞానాన్ని నేర్పిన గురువును మరువరాదని, అత్యుత్తమ మార్కులు సాధించి, పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ జూలై నాటికి పాఠశాలలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు కోసం సక్రు సేవా సమితి సహకారం అందించాలని కోరడంతో వెంటనే స్పందించిన సేవాసమితి చైర్మన్ జైత్రాం అందుగీకరించి ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎన్. విజయ కుమారి తమ పాఠశాలలో స్వీపర్, స్కావెంజర్, నియమించే విధంగా చూడాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కోరగా వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి పనిచేసేందుకు స్వీపర్ లను నియమించుకోవాలని తన జీతం నుంచి వారికి వేతనం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా పాఠశాలకు వచ్చిన బిఎల్ఆర్ ను కలిపేందుకు విద్యార్థినిలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, డాక్టర్ ఉప్పల పద్మ తో పాటు న్యాయ సేవా సమితి సెక్రటరీ, న్యాయవాది శ్రీధర్ గౌడ్, శశిధర్ నాయక్, డాక్టర్లు రాజేష్, జితేందర్, మాజీ సర్పంచ్ లు నాగునాయక్ సీతారాం, యూత్ కాంగ్రెస్ నేరుగా ఉపాధ్యక్షులు సిద్దు నాయక్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మొదలైన వాడపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

దామరచర్ల,మార్చి 06, ( ప్రజా జ్యోతి ): దామరచర్ల మండలంలోని ప్రసిద్ధిగాంచిన వాడపల్లి సంగమ క్షేత్రంలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా వేద పండితులచే లక్ష్మీనరసింహ స్వాముల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పలు రకాల పూజలు,యజ్ఞ యాగాదు లాంటి క్రతువులు నిర్వహించనున్నారని ఆలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకవర్గం సభ్యులు చైర్మన్ పొదిల శ్రీనివాసు, దేవాండ్ల నాగయ్య, బాణావత్ అరుణ, అలుగుల దుర్గారావు, చిట్టిపోలు వెంకట సర్వయ్య, కాతోజు శ్రీధర్, మాగంటి గురుమూర్తి, రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ ప్రతిష్ట,శివపార్వతుల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన ఆహ్వానం



నాంపల్లి, మార్చి, 06 (ప్రజా జ్యోతి):స్థానిక గ్రామస్తులందరికీ శ్రీ భక్త మార్కండేయ శివాలయంనకు నూతనంగా తెచ్చిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రాణప్రతిష్ట నిర్వహించుటకు గురువారం ఉదయం 8 గంటల నుండి కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ కమిటీ తెలిపారు. అలాగే శివరాత్రి రోజు రాత్రి 10 గంటలకు శివపార్వతుల కళ్యాణము,12 :05 నిమిషాలకు లింగోద్భవ సమయంలో స్వామికి పంచామృతాలతో అభిషేకము నిర్వహిస్తారు. శనివారం మధ్యాహ్నం12: 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.కావునా నాంపల్లి గ్రామ ప్రజలకు, భక్తులకు ఇదే ఆహ్వానంగా భావించి ప్రాణ ప్రతిష్ట మరియు కళ్యాణం మహోత్సవం కార్యక్రమానికి హాజరై స్వామివారి సేవలో పాలుపంచుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ భక్త మార్కండేయ శివాలయం నాంపల్లి వారు తెలిపారు.

# పిల్లలమర్రిలో ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

సూర్యాపేట రూరర్ మార్చ్6(ప్రజాజ్యోతి ): మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి కాకతీయుల నాటి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. అర్చకులు పులి హరిప్రసాద శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 4న ప్రారంభమైన ఉత్సవాలు అభిషేకాలు, ప్రతిష్ట విగ్రహాల ఊరేగింపుతో పాటు భక్తి శ్రద్ధలతో యంత్రం, మూర్తి ప్రతిష్ట, దిష్టి కుంభం, పూర్ణాహుతి కార్యక్రమాలతో ముగిసాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాకేష్ గౌడ్-సుశ్మ, కనకసుబ్రమణ్య శ్రీనివాసశర్మ-లక్ష్మి, చుండి కేశవరెడ్డి- రమాదేవి, మాటూరి గోపాలకృష్ణ-రాధ దంపతులతో పాటు పలువురి దాతల సహకారంతో ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు నందీశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొట్ల సైదులు, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, డైరెక్టర్లు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి అధ్యక్షునిగా సుర్వి రాజుగౌడ్



సంస్థాన్ నారాయణపురం, మార్చి 06, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి నూతన అధ్యక్షునిగా సుర్వి రాజు గౌడ్ నియామకమయ్యారు. మండలంలోని అల్లందేవి చెరువు గ్రామానికి చెందిన సుర్వి రాజు గౌడ్ బీజేవైఎం జిల్లా నాయకునీగా పనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పాశం భాస్కర్ నియమించారు. తన నియామకం నికి సహకరించిన నాయకులందరికీ సర్వే రాజ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీని మరింత పటిష్టం చేస్తానని తెలిపారు.

# రివర్ హాస్పిటల్స్ లో బ్రెయిన్ స్ట్రోక్, సిటీ స్కాన్ సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, మార్చి 06, ( ప్రజా జ్యోతి ): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ఆర్) కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని రివర్ హాస్పిటల్స్ లో బుధవారం బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్, సిటీ స్కాన్,కేంద్రాలను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. సామాన్యులకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా రివర్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోనే మొట్టమొదటి సారిగా బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్ ను ప్రారంభించి వైద్య సేవలను అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. నగరాలలో లభిస్తున్న అన్ని రకాల వైద్య సేవలను రివర్ హాస్పిటల్ లోనే అందిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు రివర్ హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అబ్దుల్ ఘని, దేశిడి శేఖర్ రెడ్డి, రివర్ హాస్పిటల్ కు చెందిన వీరారెడ్డి, సైదిరెడ్డి తోపాటు డాక్టర్లు హర్షవర్ధన్, కే రాజు, సంపత్ కుమార్, టి గౌతమ్ రెడ్డి, కెవిఎస్ లోహిత్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, చలపతిరావు, అలీమ్, మాజీ సర్పంచ్ నాగు నాయక్, సీతారాం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిద్దు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా కత్తి ఉపేందర్ మాదిగ

పెన్ పహాడ్ మండలం మార్చి 6(ప్రజా జ్యోతి): టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర నూతన అధ్యక్షులు శిరసనోళ్ల బాలరాజు మాదిగ అధ్యక్షతన సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పెన్ పహాడ్ మండలం దూపాడు గ్రామానికి చెందిన కత్తి ఉపేందర్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కత్తి ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుల వారికి, రాష్ట్ర నూతన అధ్యక్షుల వారికి సూర్యాపేట జిల్లా నాయకులకు కత్తి ఉపేందర్ మాదిగ హృదయపూర్వకమైన ఉద్యమాభి వందనాలు తెలిపారు. అధ్యక్షుల పిలుపుమేరకు టిఎమ్ఆర్పిఎస్ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషాపంగు సత్యం మాదిగ, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పాతకోట్ల రమేష్ మాదిగ, పెన్పహాడ్ మండల నాయకులు ఒగ్గు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహిళ శక్తి వందన్ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు

**మహిళలను శక్తిమంతులుగా మార్చే బిల్లులపై రాష్ట్రపతి ఆమోద ముద్ర...**

**నరేంద్ర మోడీ ప్రసంగం స్క్రీన్ పై ఏర్పాటు...**

**తిలకించిన మహిళా శక్తి నారీమణులు...**




దేవరకొండ మార్చి 06( ప్రజాజ్యోతి ): మహిళలను శక్తి వంతం చేయుటకే శక్తి వందన్ కార్యక్రమాన్ని

దేవరకొండ శివాలయం వద్ద బిజెపి నాయకులు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమ కొ ఆర్డినెటర్ కురమ్పల్లి ఎంపీటీసీ అగిరిషెట్టి అనిత మాట్లాడుతూ మహిళలను శక్తి వంతం చేయుటకే పార్లమెంట్ లో మహిళా శక్తి వందన్ బిల్లుకు రాష్ట్ర పతి ఆమోదముద్ర వేశారని శక్తి వందన్ బిల్లు పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించిన కార్యక్రమాన్ని స్క్రీన్ పై మహిళా కార్యకర్తలకు చూపించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ లోక్‌సభ, రాజ్యసభల ఆమోదం పొందిన నారీ శక్తి వందన్ చట్టం బిల్లును తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని తెలిపారు.ఈ బిల్లు సెప్టెంబర్ 20న లోక్‌సభలో, సెప్టెంబర్ 21న రాజ్యసభలో ఆమోదం పొందినదని అన్నారు.ఈ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో ప్రతిష్టాత్మాకంగా తీసుకొచ్చామని తెలిపారు.ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు లభిస్తాయన్నారు.ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించినప్పుడు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జండర్ న్యాయం కోసం మన కాలంలోని అత్యంత పరివర్తనాత్మక విప్లవం అని అన్నారని తెలిపారు.ప్రభుత్వం ఇటీవల సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిందని ఈ సమయంలో రెండు చారిత్రక విషయాలు జరిగాయన్నారు.చాలా పార్టీలు ఈ బిల్లుకు మద్దతు పలికాయన్నారు.సెప్టెంబర్ 20న లోక్‌సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా మరో రెండు ఓట్లు వచ్చాయని తెలిపారు.చివరకు మూడింట రెండొంతుల మెజారిటీతో బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింనదని తెలిపారు.వాస్తవానికి జనాభా లెక్కలు, డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే బిల్లును అమలు చేస్తామని బిల్లులోని నిబంధనలు చెబుతున్నాయన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత జనాగణన నిర్వహించి , ఆ తర్వాత డీలిమిటేషన్ ఉంటుందని తెలిపారు.ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సహా పలు పార్టీలు వీలైనంత త్వరగా దీన్ని అమలు చేయాలని డిమాండ్ చేయగా, ఓబీసీ (ఇతర వెనుకబడిన తరగతులు), ముస్లిం మహిళలను కూడా ఇందులో చేర్చాలని కోరమన్నారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణాటి సురేష్,అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, ఇదెం రవి. చండీశ్వర్ సముద్రాల సహదేవ్, రమెష్ తదితరులు పాల్గొన్నారు

